కెరటం
( సామాన్యుడి ఆయుధం ) న్యూస్
ఆదివారం 11, ఆగష్టు 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

## పోస్టల్ సేవలను విస్తృతపరచండి

3




# దళిత క్రైస్తవులకు ఎస్సీ కుల హోదా ఇవ్వాలి

- కేథలిక్ ఎస్సీ /బీసీ / లేటీ- ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆఫీస్ ఎదుట ప్రార్ధనతో నిరసన
- అనంతరం కలెక్టరేట్ ఆఫీస్ లో వినతి పత్రం
- ముఖ్యఅతిథిగా బిషప్ శ్రీ శ్రీ సగిలి ప్రకాష్

వనం నాగయ్య, కెరటం న్యూస్

ఖమ్మం నగరంలో శనివారం కేథలిక్ ఎస్సీ /బీసీ / లేటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించి కలెక్టరేట్ ఆఫీస్ ఎదుట ప్రార్ధనతో నిరసన తెలియజేశారు . ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిషప్ శ్రీ శ్రీ సగిలి ప్రకాష్ పాల్గొని మాట్లాడారు . దళిత క్రైస్తవులకు షెడ్యూల్డ్ (SC) ఎస్సీ కులాల హెరీదా ఇవ్వాలని కోరారు . దళితులు సిక్కు , జైన , బౌద్ధ మతం తీసుకున్న వారికి ఎస్సీ హూదా ఉందని 1950 రాష్ట్రపతి మిగతా 2లో..





## తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం మారిన ఆదివాసీల వేడుకలపై చిన్న చూపేనా?

- ఆదివాసి ఐక్య కార్యాచరణ వేదిక నాయకుల డిమాండ్

5



## శివశంకర్‌కు ఎంపీ వద్దిరాజు ఘన నివాళులు





**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్:** కేంద్ర మాజీ మంత్రి, బీసీలకు ఉమ్మడి రాష్ట్రంలో, జాతీయ స్థాయిలో ఓబీసీలకు రిజర్వేషన్స్ సాధించి పెట్టిన మహనీయులు జస్టిస్ పుంజాల శివశంకర్ 95వ జయంతి ఉత్సవాలు శనివారం తెలంగాణలో ఘనంగా జరిగాయి. జయంతి ఉత్సవాలలో భాగంగా ప్రధాన కార్యక్రమం హైదరాబాద్ ఎగ్జిబిషన్ మైదానంలోని గాంధీ సెంటెనరీ హాలులో జరిగింది. రాజ్యసభలో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే.లక్ష్మణ్, మాజీ న్యాయమూర్తులు మిగతా 3లో..

# రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి

- కొత్తపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలకి చెందిన 8వ తరగతి విద్యార్థి...
- ఆశ్రమ పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యమే మా కుమారుని ప్రాణం తీసిందని విద్యార్థి తల్లిదండ్రులు ఆరోపణ
- విద్యార్థి మృతిని గోప్యంగా ఉంచేందుకు ప్రయత్నించిన ఆశ్రమ పాఠశాల యజమాన్యం, అధికారులు

కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం కొత్తపల్లి ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలకు చెందిన 8 తరగతి విద్యార్థి కుంజ దీపక్ (14 ) శనివారం జరిగిన రోడ్డు ప్రమాద ఘటనలో తీవ్ర గాయాలు పాలై మృతి చెందాడు. ఈ ప్రమాదానికి సంబంధించి ప్రత్యక్ష సాక్షులు కుటుంబీకులు అందించిన వివరాలు ప్రకారం తుమ్ముగూడెం మిగతా 2లో..



కుంజా దీపక్ మృతదేహం

# దళిత క్రైస్తవులకు ఎస్సీ కుల హోదా ఇవ్వాలి

(మొదటిపేజీ తరువాయి..)

పేరా 3 ఉత్తర్వు ద్వారా క్రైస్తవ మతం తీసుకున్న వారికి ఎస్సి హేరీదా లేదని అనడం ద్వారా రాజ్యాంగం ప్రసాదించిన మత స్వేచ్ఛ హక్కులకు భంగం కలుగుతుందని అన్నారు .74 సంవత్సరాల మత స్వేచ్ఛ హక్కు ఈ వివక్షత రద్దు పరచాలని , దళితులు ఏ మతంలో ఉన్న వారిని ఇంకా అంటరాని వారిగా ఊరికి దూరంగా ఉంచడం అలాగే విద్యా , వైద్య , సామాజిక , సమానత్వం లేక అణచివేతకు గురవుతున్నారని వారు పేర్కొన్నారు . కావున ఈ పార్లమెంట్ సమావేశాలలోనే దళిత క్రైస్తవ బిల్లును ప్రవేశపెట్టాలి . జస్టిస్ రంగనాథ్ కమిషన్ సిఫార్సు అమలు చేయాలి . భారత రాజ్యాంగ ప్రాథమిక హక్కులకు భంగం కలిగించే రాష్ట్రపతి ఉత్తర్వుల 1950 లోని పేరా 3నీ తొలగించాలి . దళిత



క్రైస్తవులకు , ముస్లింలకు షెడ్యూల్ కులాల ఎస్సీ హెరీదా కల్పించాలని కోరారు . మాది న్యాయబద్ధమైన పోరాటమని అందరూ సహకరించాలని అన్నారు . భారతదేశంలో అన్ని మతాలకు ప్రాధాన్యత ఉంటుందని మేము భావిస్తున్నాము అని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో ఖమ్మం కేథలిక్ మేత్రాసన బిషప్ సగిలి ప్రకాష్ , ఎస్సీ బీసీ లేటీ కమిషన్ ఫాదర్ శభాష్టియన్ , ఫాదర్ ఎం.రాజు , ముత్తమాల ప్రసాదు , కొమ్ము ప్రసాద్ , రెవరెండ్ ఫాదర్ తప్పెట శౌరి , రెవరెండ్ ఫాదర్ బత్తుల జయరాజు , రెవరెండ్ సిస్టర్ సుందరి , శ్రీమతి పిల్లి సుందరి మరియు మత గురువులు అనేకమంది ఫాదర్లు , సిస్టర్లు , క్రైస్తవులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి

(మొదటిపేజీ తరువాయి..)

మండలం పాత బండారు గూడెం గ్రామానికి చెందిన కుంజా లక్ష్మయ్య పార్వతి దంపతుల పెద్ద కుమారుడు దీపక్ కొత్తపల్లి ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్నాడు కొత్తల పండుగ జరగనుండగా ఆ పండుగకు ఇంటికి వెళ్లడానికి దీపక్ తో పాటు అదే గ్రామానికి చెందిన అదే పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న కాటేబోయిన జస్వంత్, 8వ తరగతి చదువుతున్న కాటే బోయిన కార్తీక్, ఆరవ తరగతి చదువుతున్న కుంజ అనిల్ లు నలుగురు కలిసి ఇంటికి వెళ్లడానికి కొత్తపల్లిలో ఆటో ఎక్కి బయలుదేరారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎటపాక మండలం తునికి చెరువు సమీప అడవిలో ఈ నలుగురు విద్యార్థులు ప్రయాణిస్తున్న ఆటో వెళుతుండగా భద్రాచలం నుండి కొత్తపల్లి వైపు వస్తున్న కారు వీరి వాహనాలకు ఎదురుగా రాగా. ఒకదానికొకటి తప్పుకునే క్రమంలో ఆ ప్రాంత రోడ్డు సింగిల్ రోడ్డు కావడంతో కారు వెనుక భాగంలో ఆటో తగలగా ..ఆటో అదుపుతప్పి. పల్టీ కొట్టింది ఈ ప్రమాదంలో కుంజ దీపక్ తలమీద తీవ్రగాయమై తీవ్రంగా రక్తస్రావం అవ్వగా మిగిలిన ముగ్గురు విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయి. స్వల్ప గాయాలైన ముగ్గురు విద్యార్థులు తలకు తీవ్ర గాయమై రక్తస్రావం జరుగుతున్న కుంజా దీపక్ ఛాతి మీద నొక్కుతూ సి పి ఆర్ చేసి బతికించే ప్రయత్నం చేశారు ఈలోగా అదే రోడ్డు మార్గం గుండా కొత్తపల్లి గ్రామానికి చెందిన వరస ముదరాజు అనే వ్యక్తి ఆటోపై తన భార్యను హాస్పిటల్ కి తీసుకు వెళుతున్న క్రమంలో ప్రమాదానికి గురైై రోడ్డు పక్కన పడి ఉన్న కొత్తపల్లి ఆశ్రమ పాఠశాల విద్యార్థులను చూసి వెంటనే ఆటో ఆపి అదే ఆటోపై క్షతగాత్రులను ఎక్కించుకొని భద్రాచలం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్కి తరలించి వైద్యం అందించే ప్రయత్నం చేస్తుండగానే కుంజా దీపక్ మృతి చెందాడు.

**విద్యార్థులు తల్లిదండ్రులు రాకుండా విద్యార్థులు ఇంటికి వెళ్లడానికి ఎవరు అనుమతి ఇచ్చారు?**

ఆశ్రమ పాఠశాలలో జరుగుతున్న విద్యార్థులు తమ ఇళ్లకు వెళ్లాలంటే సెలవు సిటీ రాసి ప్రధానోపాధ్యాయులకు లేదా ఆశ్రమ పాఠశాల డిప్యూటీ వార్డెన్ కి ఇచ్చి విద్యార్థులు తల్లిదండ్రులు విద్యార్థులను తమ Left ఇంటికి తీసుకువెళ్లడానికి ఆశ్రమ పాఠశాలకు వస్తేనే సాధారణంగా అనుమతిస్తారు అలా అనుమతించిన క్రమంలో పాఠశాల బయటికి వెళ్లే విద్యార్థులు గేటు వద్ద ఉండే వాచ్ మెన్ కి అవుట్ పాస్ ఇచ్చి బయటకు వెళ్లాల్సి ఉంటుంది. ఆశ్రమ పాఠశాలకి వచ్చే విద్యార్థుల వివరాలు, ఆశ్రమ పాఠశాల నుండి బయటకు వెళ్లే విద్యార్థుల వివరాలు వారిని బయటకు తీసుకు తీసుకు వెళ్లేందుకు ఫోన్ నెంబరు తో సహా డిప్యూటీ వార్డెన్ ఎప్పటికప్పుడు రిజిస్టర్ లో రాసుకొని భద్రపరుస్తుంటారు. విద్యార్థులను తీసుకువెళ్లడానికి తల్లిదండ్రులు రాని పక్షంలో బయటకు వెళ్లడానికి ఎట్టి పరిస్థితులు అనుమతించారు కానీ ప్రమాదానికి గురైన విద్యార్థుల విషయంలో కనిపించడం లేదు. విద్యార్థులు కోసం ఎవరూ రాకుండానే బయటికి వెళ్లడం మీరు బయటికి వెళ్లే క్రమంలో ఆశ్రమ పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయులు గాని డిప్యూటీ వార్డెన్ గాని గేటు వద్ద ఉండవలసిన వాచ్ మెన్ గాని స్థానికంగా లేనట్లు తెలిసింది. కొత్తపల్లి ఆశ్రమ పాఠశాల విద్యార్థులు బయటకు వెళ్లాలన్నా, పాఠశాలకు రావాలన్న జవాబుదారీతనంగా ఉండవలసిన పద్ధతులు ఏవి పాటించారని పాఠశాల యాజమాన్యం స్థానికంగా ఉండరని దీంతో ఎవరు ఇష్టం వచ్చినట్టుగా వారు వస్తూ పోతూ ఉంటారని పాఠశాల సెలవు దినంలో ఆశ్రమ పాఠశాల విద్యార్థులంతా వాగులు వంకలు చెట్టుకొకరు పుట్టకొకరు తిరుగుతుంటారని ఈ పాఠశాలకు ఇది సరా మామూలేనని పలువురు విద్యార్థుల



గాయపడిన విద్యార్థి

తల్లిదండ్రులు వాపోయారు.

**ప్రమాద సంఘటనను గోప్యంగా ఉంచడానికి ప్రయత్నించిన, పాఠశాల యాజమాన్యం, అధికారులు**

కొత్తపల్లి ఆశ్రమ పాఠశాల విద్యార్థి ఆటో ప్రమాదంలో మరణించి మరో ముగ్గురుకి గాయాలు పాలైన సంఘటనని కొత్తపల్లి ఆశ్రమం పాఠశాల యాజమాన్యం ఐటిడిఏ అధికారులు గోప్యంగా ఉంచే ప్రయత్నం చేశారని విమర్శలు వినబడుతున్నాయి ఆటో ప్రమాదంలో ఏకంగా ఓ విద్యార్థి ప్రాణాలే కోల్పోతే ఆ విద్యార్థి ప్రాణానికి విలువ లేనట్లుగా ప్రమాదం జరిగి రెండు గంటలు దాటిన ఆశ్రమ పాఠశాల యాజమాన్యం సంఘటన స్థలముకు గాని హాస్పటల్ కి గాని వెళ్లలేదని తెలిసింది. ఈ ప్రమాద విషయాన్ని బయట సమాజానికి తెలియకుండా ఇటు కొత్తపల్లి గ్రామస్తులకు గాని విద్యార్థుల స్వగ్రామమైన పాత బండారు గూడెం గ్రామస్తులకు విద్యార్థులకు కుటుంబీకులకు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా కి ప్రమాద సంఘటన గురించి తెలియపరచకుండా గోప్యంగా ఉంచి తమ తప్పు ఏమీ లేదని తప్పించుకునేందుకు ఆశ్రమ పాఠశాల యాజమాన్యం ఐటిడిఏ అధికారులు తీవ్ర ప్రయత్నాలు కొనసాగించినట్లు తెలుస్తుంది. ఆశ్రమ పాఠశాలల నుండి తమకు చెప్పకుండానే పారిపోయారనే వాదనను తెరమీదకు తీసుకువచ్చి తాము బాధ్యులం కాదని పరిస్థితిని తమకు అనుకూలంగా మలుచుకునేందుకు ఆశ్రమ పాఠశాల యాజమాన్యం అధికారులు ప్రయత్నాలు చేశారని ఆరోపనాలువినిపిస్తున్నాయి.

**ఆశ్రమ పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యమే మా కుమారుని ప్రాణం తీసింది. మృతుని తల్లిదండ్రుల ఆరోపణ**

కొత్తపల్లి ఆశ్రమ పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యమే మా కుమారుని ప్రాణం పోవడానికి



ఆటో ప్రమాదము గాయపడిన విద్యార్థులు

కారణమైందని మృతుని తల్లిదండ్రులు ఆరోపించారు. విద్యార్థులు ఇంటికి రావాలనుకున్నప్పుడు మీ మీ తల్లిదండ్రులను పిలిపించండి అప్పుడే మీరు ఇంటికి వెళ్లడానికి అనుమతిస్తాం అని ఆశ్రమ పాఠశాల యాజమాన్యం కరాకండిగా చెప్పి విద్యార్థులను కట్టడి చేసి ఉంటే ఇంత ఘోరం జరిగేది కాదని. దీపక్ తల్లిదండ్రులు కంటతడి పెట్టారు. బాగా చదివి మంచి ఉద్యోగం సంపాదించి గొప్పగా బ్రతుకుతారని పెంచుకున్న మాకు ఆటో ప్రమాద రూపంలో అర్ధాంతరంగా చిన్న వయసులోనే తనువు చాలించిన కుమారుడిని చూసి తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు బోరున విలపించారు. ఈ సంఘటనపై ఐటిడిఏ అధికారులు పూర్తి విచారణ జరిపి నిరుపేద ఆదివాసీ కుటుంబమైన న్యాయం జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. కొత్తపల్లి ఆశ్రమ పాఠశాల విద్యార్థి దీపక్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం ఐటిడిఏ పిఓ కి తెలియడంతో అధికారుల ద్వారా ప్రమాద వివరాలు తెలుసుకున్న ఆయన దీపక్ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చినట్లు డిడి మనమ్మ దీపక్ కుటుంబ సభ్యులకు తెలిపినట్లు తెలిసింది. దీపక్ తల్లిదండ్రులు కారు ఢీకొనడంతోనే మా కుమారుడు మరణించాడని ఎటపాక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు సేవ పంచనామా నిర్వహించి పోస్టుమార్టం చేయించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## శివశంకర్‌కు ఎంపీ వద్దిరాజు ఘన నివాళులు



(మొదటిపేజీ తరువాయి..)

జస్టిస్ వీ.ఈశ్వరయ్య, భవానీప్రసాద్, ఎమ్మెల్సీ ఎల్.రమణ, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్,జల వనరుల అభివృద్ధి సంస్థ మాజీ ఛైర్మన్ వీ.ప్రకాష్, పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ సభ్యులు సీ.విఠల్,రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు తదితరులు శివశంకర్ చిత్రపటానికి పూలుజల్లి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్ ఆకుల రజిత్, కో-కన్వీనర్ సర్దార్ పుటం పురుషోత్తమ రావు, ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, ఉన్నత విద్యా మండలి వైస్ ఛైర్మన్ ప్రొఫెసర్ వేదుళ్ల వెంకటరమణ,బీసీ కమిషన్ మాజీ సభ్యులు జూలూరు గౌరీశంకర్, బీసీ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్,మున్నూరుకాపు ప్రముఖులు రౌతు కనకయ్య, ప్రొఫెసర్ జీ.లక్మణ్,దుర్గం రవీందర్, ఏ.సత్యనారాయణ,పడాల భిక్షపతి,నేతి మంగమ్మ,ఊసా రఘు, లవంగాల అనిల్, బండి పద్మ తదితరులు దివంగత మహానేత శివశంకర్ చిత్రపటానికి పూలుజల్లి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ...బీసీలకు రిజర్వేషన్స్ సాధించి పెట్టిన మహనీయులు శివశంకర్ మనందరికి ఆరాధ్యులుహైదరాబాద్ శివార్లలోని మామిడిపల్లిలోని ఒక సామాన్య కుటుంబంలో జన్మించిన శివశంకర్ 80ఏండ్ల కిందటే 1800 కిలోమీటర్లు దూరంలో ఉన్న అమృత్ సర్ వెళ్లి డిగ్రీ చదివారు. జీవితంలో ఉన్నతంగా ఎదగాలనే బలమైన సంకల్పం కలిగి క్రమశిక్షణ, అంకితభావంతో ముందుకు సాగిన ఆయన మనందరికి ఆదర్శప్రాయులు, స్ఫూర్తిప్రదాత న్యాయవాదిగా, న్యాయమూర్తిగా, కేంద్ర మంత్రిగా, గవర్నర్ గా శివశంకర్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం అని ఎంపీ వద్దిరాజు అన్నారు.

## శ్రీవారి సేవలో గార్ల సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ దంపతులు



**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:** గార్ల మండలంలోని మర్రిగూడెం గ్రామ పంచాయతీలో కొలువై ఉన్న కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేట వెంకటేశ్వర స్వామి సేవలో పాల్గొని స్వామివారికి వెండి ఆభరణాలను శనివారం గార్ల మండల పిఎసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ దంపతులు సమర్పించారు, 100116/- విలువ గల వెండి ఆభరణములు సమర్పించారు వాటిలో వెండి పళ్లెం వెండి గ్లాసు వెండి రజితహారము స్వామివారి కీ సమర్పించారు..

# బీసీ సత్యాగ్రహ దీక్షకు ఎంపీ వద్దిరాజు సంపూర్ణ మద్దతు

**హైదరాబాద్ బ్యూరో కెరటం న్యూస్:** కులగణన చేపట్టాలని, స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్స్ కల్పించాలంటూ బీసీలు సత్యాగ్రహ దీక్ష చేబూనారు. హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద శనివారం చేపట్టిన ఈ దీక్షకు రాజ్యసభలో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ బీసీల న్యాయమైన హక్కుల సాధనకు సత్యాగ్రహ దీక్ష చేస్తున్న యువ కిశోరాలకు అభినందనలు చట్టసభలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల న్యాయమైన వాటా,కులగణన కోసం మీరు చేస్తున్న ఉద్యమాలకు సంపూర్ణ మద్దతు జనాభాలో సగ భాగానికి కంటే ఎక్కువ ఉన్న మన బీసీలకు రాజకీయాలలో తీవ్ర అన్యాయం జరుగుతున్నది ప్రధాని నరేంద్ర మోడీ బీసీ అయి ఉండి కూడా కేంద్రంలో



ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయకపోవడం బాధాకరం రాష్ట్ర మంత్రివర్గంలో బీసీలకు సముచిత గౌరవం లేదు మున్నూరుకాపు, ముదిరాజ్, యాదవ,విశ్వ బ్రాహ్మణులు, రజకులు మంత్రివర్గంలో ఒక్కరూ కూడా లేరు కులగణన వెంటనే చేపట్టాలని, స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్ కల్పనకు మనమందరం మరింత సంఘటితమై పోరాడి న్యాయమైన హక్కుల్ని సాధించుకుందాం ఎంపీ వద్దిరాజు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య,మాజీ మంత్రి వీ.శ్రీనివాస్ గౌడ్, ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్,బీసీ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ తదితర ప్రముఖులతో కలిసి సత్యాగ్రహ దీక్ష బూనిన వారికి నిమ్మరసం ఇచ్చి విరమింపజేశారు.

## సిపిఎం నాయకులు యస్. వెంకన్న ఆకాల మృతికి సిపిఎం జిల్లా కమిటీ సంతాపం

- **నివాళులర్పించిన నున్నా**



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ :** 43వ డివిజన్ సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు సవరం వెంకన్న (60 సం.లు) శుక్రవారం అర్ధరాత్రి అనారోగ్యంతో ఖమ్మంలో మరణించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు శనివారం ఖమ్మం నగరం, రేవతి సెంటర్ మున్సిపల్ క్వార్టర్స్ లోని వెంకన్న స్వగృహంలో మృతదేహన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నున్నా మాట్లాడుతూ వెంకన్న 43వ డివిజన్లో సిపిఎం పార్టీ అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేశారని, అనేక ఉద్యమాలు నిర్మించి పోరాటాలు జరిపారని పేర్కొన్నారు. గతంలో 43వ డివిజన్లో సిపిఎం పార్టీ గెలుపు లో ముఖ్య భూమిక పోషించారని గుర్తు చేశారు. ఖమ్మం మున్సిపాలిటీలో పబ్లిక్ వర్కర్ గా ఉద్యోగం చేస్తూ, సిఐటియు నాయకుడిగా కార్మిక వర్గ నాయ కుడిగా అనే పోరాటాలకు నాయకత్వం వహించి, కార్మికులకు అండగా నిలిచారని తెలిపారు. ఆయన అకాల మరణం పట్ల సిపియం జిల్లా కమిటీ సంతాపం, కుటుంబానికి సానుభూతి తెలియ జేస్తున్నట్లు నున్నా నాగేశ్వరరావు తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మాదినేని రమేష్, ఆర్.ప్రకాష్, ఖమ్మం టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, శాఖా కార్యదర్శి భద్రం, బీవీ, కార్పొరేటర్ బుర్రి వెంకట్ కుమార్, ఆర్ శ్రీనివాస్, కె.వెంకన్న, బుర్రి చిన్న వెంకటేశ్వర్లు, సవరం కిరణ్, జినక శ్రీను, చిలపాక నరసయ్య, రామయ్య తదితరులు వున్నారు.

# వయనాడ్ వరద బాధితుల సహాయ నిధికి విరాళాలు సేకరణ




**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** కేరళలోని వయనాడ్‌లో జరిగిన వరద భీభత్సానికి బల్కెన బాధితుల సహాయ నిధికి విరాళాలు సేకరించాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటి యిచ్చిన పిలుపులో భాగంగా ఖమ్మం జిల్లా ఖానాపురం హవేలీ సిపిఎం పార్టీ కమిటి ఆధ్వర్యంలో ప్రజల నుండి విరాళాలు సేకరణ చేసి శనివారం సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావుకు 26,100/%-% రూ.లు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా నున్నా మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యంలో సర్వస్వం కోల్పోయిన వరద బాధితుల సహాయ నిధికి ఖానాపురం హవేలి కమిటి విరాళం వసూలు చేయడం అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖానాపురం హవేలి మండల కార్యదర్శి దొంగల తిరుపతిరావు, సిపిఎం జిల్లా కమిటి సభ్యులు యర్రా శ్రీనివాసరావు, పిన్నింటి రమ్య, హవేలి మండల నాయకులు కత్తుల అమరావతి, మురారి, నల్లమల సత్యనారాయణ, జట్ల ఆనందరావు, మాచర్ల గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 11వ తేదీన బోనాల పండుగ ఉత్సవాలు

- **డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల**



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** పాత పాల్వంచ గడియకట్టలోని మైసమ్మతల్లి దేవాలయంలో ఈ నెల 11 వ తేదీన బోనాల ఉత్సవం జరుపుతున్నట్లు DCMS చైర్మన్, రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు తెలిపారు. దేవాలయంలో శనివారం జరిగిన పూజల్లో కొత్వాల పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రావణమాసము మొదటి ఆదివారం బోనాల ఉత్సవాలు జరపడం ఆనవాయితీ అని అన్నారు. ఈ ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కొత్వాల కోరారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు వంగా రమేష్, మసనం శరత్, కోసూరి కిరణ్ కుమార్, గడదాసు వెంకట్, రౌతు మల్లేష్, బర్ల పాపారావు, అగ్నిమండల భాస్కర్, కట్టా శ్రీను, పాశం నాసరయ్య, వెలువేంటి సుబ్రహ్మణ్యం, కొండపల్లి నాగరాజు, భూపల్లి మధు, కోరుకొండ చంద్రశేఖర్, పెనుగొండ వినయ్, పాల్గొన్నారు.

# మువ్వా పద్మావతి మృతి పట్ల నామ సంతాపం



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** ప్రముఖ సాహితీవేత్త, విద్యావేత్త, జాషువ సాహిత్య వేదిక అధ్యక్షుడు మువ్వా శ్రీనివాసరా వు మాతృమూర్తి మువ్వా పద్మా వతి మరణం పట్ల బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వర రావు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేసారు. పద్మావతి మృతి విషయం తెలుసుకొని, మువ్వా శ్రీనివాసరావు గారిని ఫోన్‌లో పరామర్శించి నామ తన సానుభూతిని తెలియజేసారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ వారి కుటుంబ సభ్యులకు ఈ విషాద సమయంలో ధైర్యం మరియు ఓర్పు ఇవ్వాలని ఆకాంక్షించారు.

# పోస్టల్ సేవలను విస్తృతపరచండి

- **భారత ప్రభుత్వంలో పోస్టల్ డిపార్ట్మెంట్ ను అగ్రగామిగా నిలపండి : ఖమ్మం డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ వి.వీరభద్ర స్వామి**






**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:**పోస్టల్ ఉద్యోగులు గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో పోస్ట్ ఆఫీస్ ల ద్వారా నడుస్తున్న సేవలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఖమ్మం జిల్లా పోస్టల్ సూపరింటెండెంట్ వి.వీరభద్ర స్వామి అన్నారు. శనివారం మధిర సబ్ పోస్ట్ ఆఫీస్ లో మధిర సబ్ డివిజనల్ పోస్టల్ అధికారి వై.కోటేష్ ఆధ్వర్యంలో జరిగిన డి.సి.డి.పి కార్యక్రమంలో భాగంగా ఆయన ప్రసంగించారు. గ్రామాల్లో నేడు పోస్ట్ ఆఫీస్ సేవలు విస్తృతంగా ప్రజల్లోకి బలంగా తీసు కెల్లాలని గ్రామీణ తపాలా ఉద్యోగులను ఆయన కోరారు.చిన్న మొత్తాల పొదుపు సంస్థల్లో భాగంగా ఎస్బి,ఆర్.డి, ఎస్.ఎస్.ఏ, టీడీ లాంటి పథకాలను గ్రామీణ ప్రాంతాల్లో బాగా ఆదరిస్తున్నారని, వృద్ధాప్య పెన్షన్లు, ఉపాధి హామీ ద్వారా కూలీలకు చెల్లించే డబ్బులు గ్రామీణ ప్రాంతాల్లో పోస్ట్ ఆఫీస్ ద్వారా ప్రజలు ప్రయోజనం పొందుతున్నట్లు ఆయన తెలిపారు. వీటితోపాటు మహిళా సమాన్ యోజన, అటల్ పెన్షన్ యోజన లాంటి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన కోరారు. వీటితోపాటు పోస్ట్ ఆఫీస్ పోస్టల్ పేమెంట్ బ్యాంకు ద్వారా ప్రజలకు ఎన్నో సర్వీసులను అందిస్తుందన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు బ్యాంకులకు వెళ్లకుండా పోస్టల్ పేమెంట్ బ్యాంకు ను ఉపయోగించుకునేలా ప్రజలలో చైతన్యం తేవాలని కోరారు.ఇన్సూరెన్స్ పథకాలలో భాగంగా గ్రామీణ తపాలా జీవిత బీమా మరియు పోస్టల్ జీవిత బీమా పథకాలను ప్రజలు విరివిగా ఉపయోగించుకునేలా ప్రజలను చైతన్య పరచాలని కోరారు. ఇతర జీవిత బీమా పథకాల కన్నా పోస్ట్ ఆఫీస్ ఇన్సూరెన్స్ పథకాలు గొప్పగా ఉన్నాయని ఆయన తెలిపారు. వీటిపై ప్రజల్లో అవగాహన పరిచాలని ఆయన కోరారు. బీమా రంగంలో కూడా పోస్టల్ డిపార్ట్మెంట్ విస్తృతమైన సేవలందిస్తున్నట్లు ఆయన తెలిపారు గ్రామీణ ప్రాంతాల్లో వీటిపై ప్రజలకు అవగాహన పరచాలని ఆయన కోరారు కేవలం 530 రూ. 750రూ. ప్రీమియం చెల్లిస్తే 10 లక్షల రూ.లు, 15 లక్షలు రూ.లు. ప్రమాద బీమా క్లెయిమ్స్ పొందవచ్చని ఇంత చిన్న మొత్తంలో ప్రీమియం గా చెల్లిస్తే ప్రమాద బీమా గా పెద్ద మొత్తంలో ఇన్సూరెన్స్ అందుతుందని అది వారి కుటుంబానికి పెద్ద ఆసరా అవుతుందని ఆయన వివరించారు. అనంతరం పోస్టల్ సిబ్బంది ఆధ్వర్యంలో జిల్లా పోస్టల్ ఎస్పీకి మొక్కను బహుమతిగా ఇచ్చి శాలువ కప్పి సన్మానించారు. మధిర సబ్ ఆఫీస్ ఆవరణలో హరిత హారంలో భాగంగా డివిజనల్ పోస్టల్ ఎస్పీ వి వీరభద్ర రావుచే మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో మధిర సబ్ డివిజన్లో ఉన్న సబ్ పోస్ట్ మాస్టర్లు, ఎం.ఓ లు, మధిర సబ్ డివిజనల్ పోస్టల్ సిబ్బంది మరియు గ్రామీణ తపాలా ఉద్యోగులు పాల్గొన్నారు.

# రుణమాఫీ చేయని నీచమైన చరిత్ర బీఆర్ఎస్ దే



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** రుణమాఫీ కోసం ఖమ్మం జిల్లా వైరాలో ఆగస్టు 15 న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెడుతున్న సభకు రైతుల పెద్ద సంఖ్యలో వచ్చి విజయవంతం చేయాలని రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ సుంకేట అన్వేష్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ప్రొడక్షన్ మేనేజర్ సంధ్యారాణి, మార్కెటింగ్ మేనేజర్ ఆదినారాయణ రెడ్డి, క్వాలిటీ కంట్రోల్ మేనేజర్ వినయ్, ఖమ్మం జిల్లా విత్తన అభివృద్ధి సంస్థ ఆర్ఎం ఎన్.భిక్షం రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బాలాజీ నాయక్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొక్క శేఖర్ గౌడ్, జిల్లా రైతు సమన్వయ సమితి కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కొంటేముక్కల నాగేశ్వరరావు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య , జిల్లా కాంగ్రెస్ నాయకులు మూడు ముంతల గంగరాజు యాదవ్ , నాయకులు జెర్రిపోతుల అంజని, బచ్చలి కూర నాగరాజు, రైతులు పాల్గొన్నారు.

# ఎస్.బి.ఐ చైర్మన్‌గా చల్లా శ్రీనివాసులు శెట్టి...

- అభినందనలు తెలిపిన మాజీ ఎంపీ నామ



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్ :** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్.బి.ఐ.) ఛైర్మన్ గా చల్లా శ్రీనివాసులు శెట్టి పేరును ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇన్స్టిట్యూషన్స్ బోర్డు సిఫార్సు చేయడం తెలుగు ప్రజలకు గర్వకారణమని బిఆర్ఎస్ పార్టీ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వర రావు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా, ఆయన శ్రీనివాసులు శెట్టి కి హృదయపూర్వక అభినందనలు తెలుపుతూ ఆయన నాయకత్వంలో ఎస్.బి.ఐ. మరిన్ని విజయాలను సాధించి, మరెన్నో మైలురాళ్ళు చేరుకోవాలని ఆకాంక్షించారు. అలాగే శ్రీనివాసులు శెట్టి నాయకత్వంలో బ్యాంక్ మరింత ముందుకు సాగి దేశవ్యాప్తంగా బ్యాంకింగ్ రంగంలో కొత్త



మార్గదర్శకాలు సృష్టించేందుకు ఆయనకు శక్తినివ్వాలని మనస్ఫూర్తిగా కోరారు. ఈ పదవి చేపట్టడం ద్వారా దేశవ్యాప్తంగా తెలుగు ప్రజల ఖ్యాతి మరింత పెరుగుతుందని, బ్యాంకింగ్ రంగంలో తెలుగు ప్రజల ప్రతిభను ప్రదర్శించే అవకాశం అని ఆయన పేర్కొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం మారిన ఆదివాసీల వేడుకలపై చిన్న చూపేనా?

- ఆదివాసి ఐక్య కార్యాచరణ వేదిక నాయకుల డిమాండ్



**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం:** ప్రపంచ ఆదివాసీ దినోత్సవం అయిన ఆగస్టు 9 ఆదివాసీల పెద్ద పండుగ పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరుపై దుమ్ముగూడెం మండల ఆదివాసి సంఘాల ఐక్య కార్యాచరణ వేదిక కమిటీ తీవ్రంగా మండిపడ్డారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవ రోజుని అధికారిక సెలవుగా ప్రకటించాలని తెలంగాణ రాష్ట్ర ఆదివాసి శాసనసభ్యులు ఆదివాసి మంత్రులతో రాష్ట్ర ముఖ్యమంత్రి కి నేరుగా విజ్ఞప్తి చేయించిన సెలవు దినంగా ప్రకటించకపోవడం ఆదివాసీల పట్ల ఈ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి స్పష్టమవుతుందని ఆరోపించారు. ఆదివాసులను ఆదివాసి పండగ వేడుకలను చిన్నచూపు చూడడం తగదని మండిపడ్డారు. ఐక్యరాజ్యసమితి ఆదివాసీలను గుర్తించినా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఇంకా ఆదివాసులను గుర్తించలేదనిపిస్తోందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎస్టీలు కానీ లంబాడీల పండగలకి తీజ్ పండగకి సంత సేవాలాల్ జయంతులకి మాత్రం ప్రభుత్వాలు సెలవిస్తాయి కానీ నిజమైన ఆదివాసీల పండగలను మాత్రం సెలవు దినంగా ప్రకటించడానికి మనసు రావడంలేదని అన్నారు ఆదివాసీలు అంటే ఎందుకు ప్రభుత్వం వివక్ష చేసి చూస్తుందని ఆగ్రహం వ్యక్తపరిచారు ఈ కార్యక్రమంలో ఆదివాసి సంఘాల ఐక్య కార్యాచరణ వేదిక నాయకులు సోయం కామరాజు సరియం కోటేశ్వరరావు సో%శీ%ది మల్లు దొర ముర్రం వీరభద్రం మాజీ ఎంపీపీ రేసు లక్ష్మి తెల్లం హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు

# శ్రీనిధి జూనియర్ కాలేజ్ ఫ్రెషర్స్ డే వేడుకలు

**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** మధిర రెడ్డి గార్డెన్స్ నందు శ్రీనిధి జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ రమేష్ అధ్యక్షతన జూనియర్ కాలేజ్ ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ ప్రభాకర్, మధిర టౌన్ ఎస్ఐ సంధ్య, శ్రీనిధి విద్యాసంస్థల చైర్మన్ అనిల్ నెహ్రూ మరియు డైరెక్టర్ సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు. అతిథులు విద్యార్థులకు కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారన్నారు. ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రుల ఆశయాల మేరకు, మంచి ప్రవర్తనతో విద్యను కొనసాగించాలని, ఈ పోటీ ప్రపంచంలో తమ గమ్యాన్ని







చేరుకోవాలంటే కష్టంతో కాకుండా ఇష్టముతో చదవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం జూనియర్ కాలేజ్ విద్యార్థులు కల్చరల్ కార్యక్రమాలను ఆటపాటలతో ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో శ్రీనిధి డిగ్రీ కాలేజ్ ఏవో సాంబ వైస్ ప్రిన్సిపాల్ బుచ్చిబాబు అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వయనాడ్ బాధితులకు సేకరించిన విరాళాలు సిపిఎం పార్టీ మండల కమిటీకి అందజేత...

**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి :** కేరళ రాష్ట్రంలోని వయనాడ్ లో ప్రకృతి విలయతాండవంతో సర్వస్వం కోల్పోయిన వరద బాధితులకు సహాయం గా గార్ల మండల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సేకరించిన 8620 రూపాయల విరాళాలను ఆ పార్టీ నాయకులు మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ కు శనివారం అందించారు.రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు మండలంలో సేకరించిన విరాళాల ను జిల్లా కమిటీ కి



అందజేయనున్నట్లు గార్ల మండల సిపిఎం పార్టీ కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ తెలిపారు. వయనాడ్ వరద బాధితులకు విరాళాలు ఇచ్చి అండగా నిలిచిన వారికి ఈ సందర్భంగా శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు టి.నాగేశ్వరరావు, కోటయ్య, భిక్షం,సాయి, రాంబాబు తదితరులు ఉన్నారు.